క్లుప్తంగా

19 నుంచి కేశవస్వామివారి కల్యాణ మహోత్సవాలు



రాట ముహూర్తం చేస్తున్న అర్చకులు, ఈఓ వెంకటేశ్వరరావు తదితరులు

తాళ్లరేవు: మండల కేంద్రమైన తాళ్లరేవు కేశవపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీ కేశవస్వామివారి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 19 నుంచి 24 వరకు జరుగనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కల్యాణోత్సవాలకు సంబంధించి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి రాట ముహూర్తం చేశారు. ఆలయ అర్చకులు పెద్దింటి వేంకట శ్రావణ కుమారాచార్యులు నేతృత్వంలో ఈ నెల 19న శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రభాత సేవ, ప్రత్యేక అభిషేకాలు, గ్రామోత్సవం, రాత్రి 8 గంటలకు వేద పండితులు అంగర శ్రీనివాసాచార్యులు స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహిస్తారన్నారు. నిత్యం బాలభోగం, 20న కొతాయి ఉత్సవం, 21న సదస్యం, 22న గ్రామసేవ, సాంస్కృతిక కార్యక్రమాలు, 23న స్వామివారికి పూర్ణాహుతి, చక్రస్నానం, తెప్పోత్సవం, 24న శ్రీపుష్పోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కల్యాణోత్సవాల ముగింపు సందర్భంగా 25వ తేదీన మహా అన్నదానం నిర్వహిస్తామని, ఆయా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా ఈఓ వేంకటేశ్వరరావు కోరారు.

నీట్ పరీక్షా కేంద్రం మంజూరుకు కృషి

యానాం: నీట్ పరీక్షా కేంద్రాన్ని యానాంలో కేటాయించాలంటూ తాను గతంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వినతులు అందించడంతో ఈ ఏడాది స్థానిక నవోదయ విద్యాలయంలో సెంటర్ కేటాయించారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ శనివారం తెలిపారు. యానాం నుంచి నీట్ రాసేందుకు విద్యార్థులు వందలాది కిలోమీటర్ల దూరం ఆయా సెంటర్లకు వెళ్లాల్సివస్తోందని, ఈ నేపథ్యంలో తాను నీట్ పరీక్షా కేంద్రాన్ని స్థానికంగా పెట్టాలని విజ్ఞాపన చేశానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ కృషికి పలువురు తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ సారథి జగనన్నను ఆశీర్వదించండి



టి.కొత్తపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బాలకృష్ణ

ఐ.పోలవరం: బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే పరమావధిగా పాలన సాగించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని టి.కొత్తపల్లి గ్రామంలో హనుమాన్ సెంటర్, దుప్పిలంక, పండువారిపేట గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులను కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్‌ను, ఎంపీగా రాపాక వరప్రసాద్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచిచేసి తీర్పు కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. కాని చంద్రబాబునాయుడు మాత్రం గతంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలను మోసం చేసి స్కాములు, స్కీములతో రాష్ట్రాన్ని దోచుకొని ప్రజల ముందకు వస్తున్నారని అన్నారు. డమ్మీ ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరించారు. వీరి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సర్పంచ్ ప్రచారాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

ప్రచారం నుంచి వెనుదిరిగిన సర్పంచ్



సుంకరపాలెంలో సర్పంచ్‌ను అడ్డుకున్న అంబేద్కర్‌నగర్ గ్రామస్తులు

తాళ్లరేవు: వైఎస్సార్ సీపీకి రాజీనామా చేసి ఇటీవలే టీడీపీలో చేరిన సుంకరపాలెం గ్రామసర్పంచ్ టిళ్లపూడి నాగేశ్వరరావుకు శనివారం నిరసన సెగ తగిలింది. గ్రామ పంచాయతీలోని స్థానిక అంబేడ్కర్‌నగర్ గ్రామంలో టీడీపీ తరపున నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విషయం తెలుసుకున్న పలువురు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకుని సర్పంచ్ నాగేశ్వరరావు ప్రచారాన్ని అడ్డుకున్నారు. ఎవరికీ చెప్పకుండా తమతో సంప్రదించకుండా పార్టీ ఎలా మారారని ప్రశ్నించారు. పార్టీ మారింది కాక ప్రచారం చేస్తారా అంటూ పలువురు నిలదీశారు. దీంతో సర్పంచ్ మారు మాట్లాడకుండా అక్కడి నుంచి వెనుదిరిగారు.

ఫ్యాన్ గుర్తుకి ఓటేయండి

ఇంటింటా ప్రచారం



మర్లపాలెం మాజీ సర్పంచ్ పితాని శ్రీనుకు పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న బాలకృష్ణ తదితరులు

ముమ్మిడివరం: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ పేర్కొన్నారు. ఆయన శనివారం లంకాఫ్ ఠానేల్లంక గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అలాగే × జగన్ కోసం సిద్ధం≠అంటూ మండలంలో 16 గ్రామాలతోపాటు నగర పంచాయతీలో పలు వార్డులలో పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మర్లపాలెం మాజీ సర్పంచ్ వైఎస్సార్ సీపీలో చేరిక

మర్లపాలెం మాజీ సర్పంచ్ పితాని శ్రీనివాసరావు అతని అనుచరులు వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాల్కృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పితాని బాలకృష్ణ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు, కోలా బాబ్జీ, పీటీవీవర్మ, మట్టపర్తి సత్యనారాయణ, రెడ్డి శివన్నారాయణ, పెయ్యల చిట్టిబాబు, ఇందుకూరి సుబ్బరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈదరపల్లిలో మోడల్ పోలింగ్ కేంద్రం



మోడల్ పోలింగ్ కేంద్ర ముఖద్వారం

అమలాపురం రూరల్: మండలానికి ఒక పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దారు. అమలాపురం మండలంలో ఈదరపల్లిలో సచివాలయం వద్ద ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 97 పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా సిద్ధం చేశారు. ఈ కేంద్రాన్నీ అందంగా తీర్చిదిద్దారు. ముఖద్వారం ఏర్పాటు చేసి ఓటర్లను ఆకర్షించేందుకు పలు సౌకర్యాలు కల్పించారు. కేంద్రానికి వెళ్లి దారిలో కార్పెట్, ఓటర్లకు ఎండ వేడికి ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం వద్ద తాగునీరు, ఆరోగ్య శిబిరం, విద్యుత్, ఇంటర్ నెట్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈదరపల్లి గ్రామ పంచాయతీలో పరిధిలో కలెక్టర్ బంగ్లా ఉండటంతో 87 పోలింగ్ కేంద్రంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఓటు హక్కు వేయనున్నారు. ఈ గ్రామంలో మూడు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండడంతో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు.

అక్రమ రవాణాపై నిఘా కన్ను



చెక్‌పోస్ట్ వద్ద వాహనాన్ని ఆపి తనిఖీ చేస్తున్న నిఘా బృందాల ప్రతినిధులు

అమలాపురం టౌన్: సార్వత్రిక ఎన్నికల అంకం ముగింపు దశకు చేరుకుంటున్న సమయంలో నిఘా బృందాల తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ సుసరాపు శ్రీధర్, ఏఎస్పీ ఎస్.ఖాదర్ బాషా, జిల్లాకు నియమితులైన పోలీస్ అబ్జర్వర్ల పర్యవేక్షణలో దాడులు జరుగుతున్నాయి. జిల్లాలో శుక్ర, శనివారాల్లో నిర్వహించిన దాడులు, తనిఖీల్లో పట్టుబడిన నగదు, మద్యం, సారా వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ తనిఖీల్లో అక్రమ రవాణాకు పాల్పడుతున్న 13 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 22 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు, 173 డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు, 38.42 లీటర్ల ఇండియన్ మేడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సారా వ్యాపారం చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. అతని నుంచి రూ.33 వేల విలువైన సారా స్వాధీనం చేసుకున్నారు. మండపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసులతో కలసి ఎన్నికల నిఘా బృందాలు రూ.8.34 లక్షలు, రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.3 లక్షలు సీజ్ చేశాయి. అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి పేరూరు వై.జంక్షన్ వద్ద చెక్ పోస్టును జిల్లా పోలీస్ అబ్జర్వర్ ఎంవీ చంద్రకాంత్ తనిఖీ చేశారు. బొబ్బర్లంక, ఎదుర్లంక, గోపాలపురం, దిండి, జొన్నాడ, నరసాపురపు పేటల వద్ద జిల్లా చెక్ పోస్టుల్లో వాహనాలను ఆపి విస్తృత తనిఖీలు నిర్వహించారు.

వీరేశ్వరా... సర్వేశ్వరా..

- మురమళ్ల ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- ఐదు రోజులు.. ఆధ్యాత్మిక సంబరాలు



భద్రకాళీ సమేత వీరేశ్వరునికి పంచామృత అభిషేకం చేస్తున్న అర్చకులు

ఐ.పోలవరం: నిత్య కల్యాణం.. పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని మహిళలు ఆలయ ఆవరణలో పసుపు కొమ్ములను దంచి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. శైవాగమ పద్ధతిలో రాష్ట్ర ఆదిశైవ అర్చక సంఘ అధ్యక్షుడు యనమండ్ర సత్యసీతారామ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకస్వాములు, అధికారుల పర్యవేక్షణలో ఐదు రోజుల క్రతువుకు శ్రీకారం చుట్టారు. ఆలయంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, స్వామి వారికి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లను వధూవరులను సంప్రదాయ పద్ధతిలో చేశారు. బ్రహ్మోత్సవ కల్యాణ మూర్తులకు జంపన రామకృష్ణంరాజు, ప్రసన్న రాణి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో అగ్ని ప్రతిష్ఠాపన చేశారు. స్వామి, అమ్మవార్లను భద్రపీఠంపై ఉంచి గ్రామోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. నిత్యం జరిగే స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణ, యాగశాల తదితర ఏర్పాట్లు చేశారు. నిత్యం కల్యాణ కాంతులతో వెలిగే ఆలయానికి బ్రహ్మోత్సవ శోభ తోడవడంతో మరింత ఆధ్యాత్మిక శోభ వచ్చింది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ పర్యవేక్షిస్తున్నారు.



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న జంపన రామకృష్ణ



పసుపు దంచుతున్న ముత్తైదువలు

మూగబోయిన మైకుల హోరు

ఉప్పలగుప్తం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల రోజులుగా ఆయా పార్టీలకు చెందిన ప్రచార రథాలు గ్రామాల్లో తిరుగుతూ సందడి చేశాయి. ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం శనివారంతో ప్రచారానికి ముగింపు పలకడంతో ప్రచార రథాలు మూగబోయాయి. నెల రోజులు వివిధ పార్టీలకు చెందిన ప్రచార రథాలు తమ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఓటు వేయాలని హోరెత్తించాయి. మైకులు మూగబోవడంతో ఉప్పలగుప్తం మండలంలోని గ్రామాల్లో నిశబ్ద వాతావరణం అలముకుంది.

సీబీఎస్ఈ సిలబస్‌పై శిక్షణ

యానాం: యానాంతో పాటు మిగిలిన మూడు రీజియన్‌లలోని వివిధ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, టిజిటిలకు టీజీటీలకు సీబీఎస్ఈ సిలబస్‌పై ఇన్‌సర్వీసు శిక్షణ ఇస్తున్నట్టు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పి.ప్రియదర్శిని శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి డీఎస్ఈ కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 13న ఇంగ్లిషు సబ్జెక్టు అధ్యాపకులకు, 20న మేథ్స్ అధ్యాపకులకు, 27నుంచి 29 వరకు కెమిస్ట్రీ, బయోలజీ అధ్యాపకులకు, జూన్ 3 నుంచి 5వరకు కామర్స్, ఎకనామిక్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులకు, 10 నుంచి 12 వరకు ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులకు మెక్‌మిల్లాన్ ఎడ్యుకేషన్ ఇండియా సంస్థ ద్వారా ఈ శిక్షణ ఉంటుందన్నారు. నూతన సిలబస్‌ను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో విధిగా టీచర్స్ హాజరుకావాలని ఆదేశించారు.

PUBLIC NOTICE

Sri Nallam Nageswara Rao, S/o. Satyanarayana, residents of D No 2-96/2, Munukotivaripalem Area, Anathavaram, Mummidivaram Mandal, Dr BR Ambedkar Konaseema Dist- applied for loan from M/s. Shriram Finance Ltd., Chennai, having branch office at Amalapuram the security of the schedule mentioned property of him and Nallam Ratnakumari, W/o. Nageswara Rao If anybody has objection or attachments or any other interests over the properties should inform to the undersigned within 7 days from this day.

Property in Doct No 7880 of 2024 belongs to Nallam Nageswara Rao

Dr BR Ambedkar Konaseema Dist., Amalapuram SRO, Anathavaram Panchayat and village, Mummidivaram Mandal

Z Dry. R S No 121 an extent of 193.6 sq yds = 161.84 sq mts is bounded by

E: 6 feet width passage left to Nallam Ratnakumari; S: House of Nallam Ratnakumari; W: House of Munukoti Vijaya Bhimeswara Rao; N: Road;

In between the above boundaries R C C residential building therein bearing D No 2-115, assessment No 277 with doors, doorways, electrical fittings etc., and with all easement rights etc., therein.

Property in Doct No 7389 of 2018 belongs to Nallam Ratnakumari

Dr BR Ambedkar Konaseema Dist., Amalapuram SRO, Anathavaram Panchayat and village, Mummidivaram Mandal

Z Dry. R S No 95 an extent of southern in middle side 193.6 sq yds = 161.84 sq mts is bounded by:

E: Site of Munukoti Venkateswara Rao; S: Site of Guttula Suryanarayana; W: Site of Siddam Satyanarayana; N: Site of Nallam Satyavathi

In between the above boundaries R C C residential building therein bearing D No 2-115/1, with doors, doorways, electrical fittings etc., and with all easement rights etc., therein.

Date: 10-05-2024

DVVS Murthy, Advocate
Amalapuram 98483 44577